టెక్నీషియన్సు

మూలకథ : కె. బాలచందర్
స్క్రీన్‌ప్లే, సంభాషణలు : పాలగుమ్మి పద్మరాజు
పాటలు : దేవులపల్లి కృష్ణశాస్త్రి, కొసరాజు, నారాయణరెడ్డి, ఆరుద్ర
సంగీతం : యస్. పి కోదండపాణి
నేపథ్యం : సుశీల, ఘంటసాల, బాలసుబ్రమణ్యం
కళ : బి. నాగరాజన్
దుస్తులు: బి. సుబ్బారావు, శ్రీనివాసన్
నృత్య దర్శకుడు : కె ఎస్ రెడ్డి
ఛాయాగ్రహణం : ఎం. కన్నప్ప
కూర్పు : ఎన్. ఎస్. ప్రకాశం
మేకప్ : పోతరాజు, వీరరాజు
స్టిల్సు : మోహన్‌జీ. జగన్ (మోహన్ బ్రదర్సు)
పబ్లిసిటీ : మజ్జి రామారావు
సౌండ్ రికార్డింగ్ : టి. డి. కృష్ణమూర్తి
ప్రొసెసింగ్ : విజయా లేబరేటరీస్, యస్. ఆర్. రంగనాథన్
సెట్టింగ్ ; జి. మధురై, ఎన్. కృష్ణన్, కె వీరరాఘవన్
పెయింటింగ్ : ముత్తు
స్టూడియో : శారద
సాంగ్ రికార్డింగ్ భరణి, ఎ. వి. యం. అండ్ విజయ
అసోసియేట్ డైరెక్టర్ : కె. దుర్గానాగేశ్వరరావు
అసిస్టెంట్ డైరెక్టర్ : వై. సునిల్‌చౌదరి
నిర్వహణ : కె. రాఘవన్
అసోసియేట్ ప్రొడ్యూసర్ : డా॥ హెచ్. పి. సుందర్



తారాగణం

మేజర్ చంద్రకాంత్	....	ఎస్. వి. రంగారావు
శ్రీకాంత్	....	రామకృష్ణ
రవికాంత్	....	హరనాథ్
మోహన్	....	చంద్రమోహన్
మన్మధరావు	....	రమణారెడ్డి
గణపతి	....	కోటేశ్వరరావు
బాలాత్రిపురసుందరి	....	జయలలిత
రజని	....	వాణిశ్రీ
శాంతమ్మ	....	సూర్యకాంతం

మరియు

సారధి, మద్దాలి మొదలగువారు.

నిర్మాతలు :

పి. ఏకామ్రేశ్వరరావు, యన్. యన్. భట్

సినేరియో-డైరెక్షన్ ;

ఐ. యన్. మూర్తి

శ్రీ పద్మనాభ ప్రింటింగు వర్క్సు, విజయవాడ-3

శ్రీ విజయభట్ మూవీస్‌వారి

"సుఖ దుఃఖాలు"

★ కథ ★

సుఖదుఃఖాలు పడుగు పేకలుగా వేసిన వస్త్రం. మానవ జీవితం సున్నితమైనది. ఎక్కువ రాపిడికి లోనైతే పిగిలిపోతుంది.

అతి క్లిష్టమైన పరీక్షా సమయాల్లోకూడా తాము ఆదర్శాలుగా నమ్మిన మమతను, మానవత్వాన్ని నిలబెట్టుకోగల ధీరులే - మానవులలో దేవతలు. అటువంటి మహనీయుని గాధ ఈ సుఖదుఃఖాలు.

మేజర్ చంద్రకాంత సైనికోద్యోగిగా పనిచేసి పెన్షన్ పుచ్చుకున్నాడు. యుద్ధరంగంలో కళ్ళుపోయినా అతని చెవులకూ, చేతులకు కళ్ళున్నాయి. మమతల విషయంలో ఎంత మెత్తనివాడో క్రమ శిక్షణ విషయంలో అంత కఠినుడు. శ్రీకాంత్ అతని పెద్దకొడుకు. పోలీసు ఉద్యోగి. చట్టమే అతనికి దైవం. రవికాంత్ రెండవ బిడ్డ. మద్రాసులో బి. ఎ. చదువుచున్నాడు. ఎన్. సి. సి. కాడెట్స్‌లో ప్రధముడు. రవి అంటే మేజర్‌కు ప్రాణం. తనలాగ రవికూడ ఆర్మీ మేజర్ కావాలని ఆయన ఆశయం. కాని రవి నిజానికి గారంవల్ల చెడ్డబిడ్డ. జులాయిగా-బాధ్యతారహితంగా తిరగటం అతనికి అలవాటైపోయింది.

రజని అనే అమ్మాయి మధ్యతరగతికి చెందినది. బి. ఎ. చదువుచున్నది. అమాయకురాలు. అద్భుతంగా పాడుతుంది. మోహన్ ఆమె అన్న. ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు. అతను మోటార్ మెకానిక్. చెమటోడ్చి సంపాదించి ఆమెను చదివిస్తున్నాడు.

రవి కన్ను ఆమెమీద పడటమేమిటి, ఆమె నతను వలలో వేసుకోవడమేమిటి – ఆమె ఊపిరి పీల్చుకునేలోగానే జరిగిపోయాయి. అతని బూటకపు వాగ్దానాలు నమ్మిందామె. అయితే రవికి అవి నిలబెట్టుకునే ఉద్దేశం అసలు లేనేలేదు.

ఆమె గర్భవతి అయింది. అది తెలిసినప్పటినుండి – రవి – ఆమెకు చిక్కకుండా తిరుగ సాగాడు. అతని అడ్రస్సు తెలిసికొని ఆమె ఉత్తరం వ్రాసింది. అది అనుకోకుండ శ్రీకాంత్ చేతిలో పడింది. ఆమెను రవి పెళ్ళిచేసికోవాలని లేకపోతే – తండ్రికి ఇదంతా చెప్పి అల్లరి పెట్టేస్తాననీ – తమ్ముడ్ని బెదిరిస్తాడు శ్రీకాంత్. తండ్రికిమాత్రం తెలియనీయొద్దని రవి కాంత్ అన్న శ్రీకాంత్‌ని బ్రతిమాలాడు.

బాలా త్రిపురసుందరి – బాల – శ్రీకాంత్ ప్రియురాలు. కాలేజీలో బి. ఎ. చదువుతూంది. ఆమె మేజర్ చంద్రకాంత్ ఇంట్లో అతి చనువుగా మెలగుతూ యుంటుంది. రజని వ్రాసిన ఉత్తరం సంగతి తండ్రికి తెలియకుండా శ్రీకాంత్ అబద్ధమాడాడు – తమ్ముడ్ని క్లిష్ట పరిస్థితులలో నుండి తప్పించడానికి. అయితే బాల, శ్రీకాంత్‌ను అపార్థం చేసుకుంది. ఆ ఉత్తరంలోని రజనికి తన ప్రియుడు శ్రీకాంత్‌కూ సంబంధముందని అనుమానించింది. నిజం చెప్పమని శ్రీకాంత్‌ను ఒత్తిడి చేసింది. కాని నిజంచెప్పి తమ్ముడ్ని బయట పెట్టలేకపోయాడు శ్రీకాంత్.

ఇంతలో మోహన్ తన చెల్లెలు రజనికి పెళ్ళి సంబంధం తీసుకొచ్చాడు రజని ఎలాగో రవిని వెతికి పట్టుకుంది. కాని ఆమెను రవి తిరస్కరించాడు. నిస్పృహతో రజని ఇంటికి వచ్చేసరికి ఆమెను చూడ్డానికి పెళ్ళివారు వచ్చి కూర్చున్నారు. మైలపడిన తన స్త్రీత్వాన్ని మరొక యువకునికి అర్పించలేక రజని ఆత్మహత్య చేసుకుంది. మోహన్ స్థాణువులా అయిపోయాడు.

తన చెల్లెలి ఆత్మహత్యకు కారకుడైన రవికోసం మోహన్ నిద్రాహారాలు మాని వెతికాడు. చివరికి పట్టుకున్నాడు. రజనిని గురించి రవి

నీచంగా మాట్లాడేసరికి – కోపం ఆగక మోహన్ బలంగా రవిని కొట్టాడు. రవి చనిపోయాడు.

మోహన్ హంతకుడయ్యాడు. పోలీసులు తరుముతూంటే, ఊరునుండి మరో వూరికి పారిపోతూ, ఆఖరికి ఒకరాత్రి తనకు తెలియకుండానే మేజర్ చంద్రకాంత్ యింట్లోనే ప్రవేశించాడు.

హంతకుడు కూడ మనిషే. అడవి జంతువును వేటాడినట్లు అతన్ని వేటాడటం తప్పు. అతన్ని ఆదరించాలి. అతనిలోని పశుత్వం పోగొట్టి అతన్ని మనిషిని చెయ్యాలి – అని వాదించే మేజర్ చంద్రకాంత్ తన బిడ్డను చంపిన హంతకుడి విషయంలో ఆ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టగలిగాడా ?

చట్టాన్ని అతి పవిత్రంగా పూజించే పోలీస్ ఆఫీసర్ శ్రీకాంత్ ఇంట్లోనే హంతకునికి ఆశ్రయమా ?

శ్రీకాంత్ ప్రియురాలు బాల మనస్సును ఆవరించిన అనుమాన పిశాచం తొలగిపోతుందా ?

ఈ సమస్యలకు సమాధానమే – హృదయాల్ని కదిలించే సుఖదుఃఖాల కథను వెండితెరపై చూచి ఆనందించండి.

★ పాటలు ★

పాట 1

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి　　　　పాడినవారు : సుశీల

పల్లవి; ఇది మల్లెల వేళయనీ
ఇది వెన్నెల మాసమనీ
తొందరపడి ఒక కోయిల - ముందే కూసింది
విందులు చేసింది

కసిరే ఎండలు కాల్చునసీ
ముసిరే వానలు ముంచునసీ
ఇక కసిరే ఎండలు కాల్చునసీ
మరి ముసిరేవానలు ముంచునసీ
ఎరుగని కోయిల ఎగిరింది　　　　॥ఎరుగని॥

చిరిగిన రెక్కల ఒరిగింది
నేలకు ఒరిగింది　　　　॥ఇది॥

మరిగిపోయేది మానవహృదయం
కరుణ కరిగేది చల్లని దైవం　　　　॥మరిగి॥

వాడే లతకు ఎదురై వచ్చువాడని వసంతమాసం
వసివాడని కుసుమ విలాసం　　　　॥ఇది॥

ద్వారానికి తారామణిహారం
హారతి వెన్నెల కర్పూరం　　　　॥ద్వారానికి॥

మోసం ద్వేషంలేని సీమలో　　　　॥మోసం॥

మొగసాల నిలిచె నీ మందారం　　　　॥ఇది॥

పాట 2

రచన : కొసరాజు　　　　పాడినవారు : ఘంటసాల, సుశీల

ఎందరు ఉన్నారూ మీలో
ఎందరు ఉన్నారూ ।
నీతికి నిలబడువారూ
నిందకు భయపడువారూ ।　　　　॥ఎందరున్నారూ॥

* * *

వచ్చానయ్యా । వచ్చానూ
వరాల లక్ష్మిని వచ్చానూ
మక్కువగలిగిన వారికీయగా
చక్కని కానుక తెచ్చానూ　　　　॥వచ్చా॥

* * *

ప్లాకుమార్కెటియర్ —

వచ్చానమ్మా వచ్చానూ-నీ
కానుక కోసం వచ్చాను
ఆ కానుక నాకు యిచ్చావంటే
కళ్ళకద్దుకొని పూజిస్తాను-

సత్రాలను కట్టించానూ
చలివేంద్రలు పెట్టించానూ　　　　॥సత్రాలను॥

గుడికి శిఖరమెత్తించానూ
బడిలో పప్పులు పంచానూ
ఎలక్షన్లలో నిలిచినవాళ్ళకు
ఎన్నో చందాలిచ్చానూ -

బ్లాకు మార్కెట్టు చేశావు
పాలడబ్బాలు దాచావు ॥బ్లాకు॥

శిక్షలు ఫైనులు తప్పుకొనంగా
బడానాయకుల మేపావు
చాలయ్యా నీ వేషాలు
జాతికి నువ్వు వేరుపురుగువు ! ॥ఎందరు॥

* * *

జైళ్ళలోన పడుకున్నాను
దేవతాపులుసు తిన్నాను
మీటింగులలో ముందుకు దూకి
ఎన్నో లెక్చరు లిచ్చాను
యిల్లూవాకిలి వదలిపెట్టి నే
ప్రజాసేవలో పండాను -

ప్రజాసేవకుడనన్నావు
ప్రజలకు టోపీ పెట్టావు
పర్మిట్లెన్నో సంపాయించి
పైసాలను తెగ తిన్నావు
దేశంపేరు చెరిచావు.
పోపో ఎందుకు అరిచేవూ -

బక్కచిక్కినా రైతులం
దిక్కులేని కూలీలమ్మూ

గంపెడు పిల్లల కన్నాము
కరువు కోటి చస్తున్నాము
మితముగ పిల్లలు కావాలి
మా బ్రతుకులు హాయిగ జరగాలి

భారతదేశపు సంపద పెంచగ
బంగారము పండించండి
పండిన పంటను దాచుకోక యీ
ప్రపంచాన్ని బ్రతికించండి

మీకోరికలను తీర్చెద
కరువుమాపి కాపాడెద
ఇదుగో కానుక పట్టండి !

పాట 3

రచన : ఆరుద్ర పాడినవారు : సుశీల, సుబ్రహ్మణ్యం

ఆమె ; ఓ పదారు నా వయసు
పండింది నా సొగసు
పడుచుగుండె తెలిసికోలేవా
ఓహో బావా... ఇలా రావా.... దోచుకోవా

ఓ.... పదారు నా

చిలిపిగా నవ్వకు
వలపులే పొంగును
కొంటె కొంటె చూపులన్ని గొడవ చేసెనోయ్
గులాబి బుగ్గలపై ఫలాన గురుతులతో
సరాగమాడినజో చల్లని మైకం

ఓ.... పదారు నా వయసు
పండింది నా సొగసు

నడకలో హంసలు నవ్వులో చిలకలు
గొంతులోన వంతపాడుకోయిలున్నది
చలాకి నా పరువం – జిలేబి తీపిసుమా
అందాల నా హొయలు – ఆరగించుమా – ఓ

ఓ పదారు నా వయసు
పండింది నా సొగసు
పదుచుగుండె తెలిసికోలేవా
ఓహో బావా – యిలా రావా దోచుకోవా

ఓ పదారు

పాట 4

రచన : పి. నారాయణరెడ్డి — పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం, సుశీల

పల్లవి;

అతడు: ఓ అందాలుచిందే ఆ కళ్ళలోనే
బంగారు కలలే దాగున్నవి ॥అందాలు॥

ఆమె : అవిరేకులు విరిసే నీకై వేచి
రేయీ పగలూ తీయని వగలై దాగున్నవి ॥ఓ అందాలు॥

అతడు: చిరుగాలిలాగా సెలయేరులాగా
చెలరేగే తీయని పరువం ఏమన్నది ! ॥చిరుగాలి॥

ఆమె: అనురాగం జిల్లున సోకే
ఆనందం వెల్లువదూకే ॥అనురాగం॥
ఆ రోజు రానీ గానీ అంటున్నది ॥ఓ అందాల॥

ఆమె: మనసైన నీవే పెనవేయగానే
అణువణువూ ఏమో ఏమో ఔతున్నది ! ॥మనసైన॥

అతడు. నీ జడలో మల్లెలు పలికే
నా యెదలో తేనెలు చిలికే ॥నీ జడలో॥
ఆ రేయి నేడే నేడే రానున్నది ॥అందాల॥

లలలాలా – అహహహ – ఓహోహోహో

పాట 5

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి — పాడినవారు, బాలసుబ్రహ్మణ్యం

మేడంటే మేడా కాదూ
గూడంటే గూడూ కాదూ
పదిలంగ అల్లుకొన్న
పొదరిల్లు మాది ॥మేడంటే॥
నేనైతే ఆకూ కొమ్మా
తానైతే వెన్నెలవెల్ల ॥నేనైతే॥
పదిలంగ నేసిన పూసెన
పొదరిల్లుమాది ॥మేడంటే॥
కోవెల్లో వెలిగే దీపం దేవి మాతల్లి
కోవెల్లో తిరిగే పాటల గువ్వ నా చెల్లి ॥కోవెల్లో॥
గువ్వంటే గువ్వకాదు గోరవంకగాని
వంకంటే వంకగాదూ–నెలవంకగాని ॥మేడంటే॥
గోరింకా పెళ్ళయిపోతే
ఏ వంకకో వెళ్ళిపోతే ॥గోరింకా॥
గూడంతా గుబులై పోదా
గుండెల్లో దిగులై పోదా ॥మేడంటే॥